# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలి



8 లో..

RNI APTEL/26/A4265

మీ తీర్పు

నిజం మా ధర్మం

ప్రజల పక్షమే మా స్వరం

తెలుగు జాతీయ వార పత్రిక

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి 01 | సంచిక 14 | సంపాదకుడు : పూలంబేటి రాఘవేంద్రకుమార్ | 28 ఆగస్టు 2026 - 03 సెప్టెంబర్ 2026 | పేజీలు : 8 | వెల 5-00

## మహానేత రాజన్నకు నాయుడుపేట

# రాజన్న పాలాభిషేకం

- పేటలో ఘనంగా వైస్సార్ వర్ధంతి వేడుకలు
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మరియు నేతలు



నాయుడుపేట (మీతీర్పు) :
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభిమాన నాయకుడు, దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు నాయుడుపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్సార్సీపీ అగ్రనేత కామిరెడ్డి రాజారెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి నాయుడుపేట రాజన్న పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గూడు కట్టుకున్నారుని, వైస్సార్ అందించిన సంక్షేమ పథకాలు చరిత్రలోనే నిలిచిపోయాయిని,దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం,108,ఉచిత విద్యుత్ తదితర పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని వెల్లడించారు. ప్రజల ఆరోగ్యానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి భరోసా ఇచ్చారుని, విద్యార్థులు ఉన్నత చదువులకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కృషి చేశారని, రైతులకు రుణమాఫీ చేసిన చరిత్ర దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిది అని అన్నారు. వైస్సార్ వర్ధంతి సందర్భంగా ప్రజలకు అన్నదాన

➤ మిగతా 3వ పేజిలో..

## సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయంలో

# అవినీతి కంపు

- అవినీతి నిరోధక శాఖ అధికారులు దృష్టి సారిస్తే భారీ అవినీతి బయటపడే అవకాశం




8 లో..

## నేరాలు జోరు.... సిబ్బంది లేరు....

# ఇదే పోలీస్ శాఖ తీరు..

**ఇంటికి తాళం వేసి కుటుంబ సమేతంగా ఊరు వెళ్లాలంటే భయం.. ఒంటరిగా మహిళ బజారుకు వెళ్లాలంటే భయం.. ద్విచక్ర వాహనాలు రాత్రి సమయంలో ఇంటి ముందు నిలిపితే భయం.. నేరాలు జరుగుతున్నాయి అన్న భయం కంటే తమ ఆస్తులు, ప్రాణాలకు రక్షణ లేదన్న భయమే ప్రజల్లో వెంటాడుతుంది. దీనికి కారణం పోలీస్ సిబ్బంది లేకపోవడం వల్ల నేరాలు అధికంగా జరుగుతున్న తీరుపై " మీ తీర్పు" ప్రత్యేక కథనం.**

....

కావలి (మీ తీర్పు ):
కావలి డివిజన్ పరిధిలో దొంగతనాలు, నేరాలు కొంతకాలంగా పెరుగుతున్నాయి. దారిలో వెళ్లే మహిళల మెడలో గొలుసులు లాక్కెళుతున్నారు. ఆ సమయంలో ప్రతిఘటిస్తే దాడులకు తెగబడుతున్నారు. ఇక తాళమే వేసిన ఇంటికి కన్నమేస్తున్నారు. ద్విచక్ర వాహనాలు మాయమైపోతున్నాయి. సిబ్బంది కొరతతో వీటిని పోలీసులు అదుపు చేయలేకపోతున్నారు. దీంతో భద్రత లేక ప్రజల్లో భయాందోళన చెందుతున్నారు.

నేరాలు ఇలా...

ంండు రోజుల క్రితం కావలి పట్టణం ఉత్తర జనతా పేటలో వస్త్ర దుకాణం నిర్వహించే కంచర్ల సంపూర్ణమ్మ అనే మహిళ మెడలో మూడు సవర్ల బంగారం గుర్తు తెలియని దుండగుడు అపహరించుకొని పోయాడు.

లికావలి పట్టణంలోని ఓ ఇంట్లో భారీ దొంగతనం జరిగింది సుమారు కోటిన్నర విలువైన సొత్తును అపహరించారు.

లిమరి కొన్ని రోజుల తర్వాత ఒకే రోజు నాలుగైదు ఇళ్లల్లో చోరీలు జరిగాయి. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో కూడా దొంగతనాలు తరచూ ఏదో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. లిఉదయగిరి ప్రాంతంలో పగలే మహిళలు గొలుసును లాక్కెళ్ళారు ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో సంఘటనలు జరిగాయి.

గత వైకాపా పాలనలో గాని నేటి కూటమి ప్రభుత్వంలో కానీ కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయలేకపోవడంతో ఉన్నవారిలో ఉద్యోగ విరమణ పొందుతుంటే పోలీస్ స్టేషన్లలో సిబ్బంది కొరత వేధిస్తుంది. ఆ ప్రభావం వల్లే చోరీలు జరిగేందుకు ప్రధాన కారణం.



.బాధితురాలు వద్ద వివరాల తెలుసుకుంటున్న డిఎస్పీ, సీఐ లు

➤ మిగతా 3వ పేజిలో..

## గోదావరి జలాలతో

# అనకాపల్లికి నవశకం



**అనకాపల్లి మీతీర్పు**
అనకాపల్లి గడ్డపై గోదావరి జలాలు అడుగుపెట్టడం ఉత్తరాంధ్ర దశాబ్దాల కలను సాకారం చేసిన చారిత్రక ఘట్టమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి, రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని అనకాపల్లిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన వెల్లడించారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా అనకాపల్లికి నీటిని తరలించడం ద్వారా ఉత్తరాంధ్ర సాగు, తాగునీటి అవసరాలు తీరడమే కాకుండా ప్రాంతీయ పురోగతికి కొత్త బాటలు పడతాయని తెలిపారు. ఈ జల ప్రవాహం ఇక్కడితో ఆగదని, రాబోయే రోజుల్లో సింహాచలం అప్పన్న చెంతకు, అరసవల్లి సూర్యనారాయణ స్వామి పాదాల చెంతకు గోదావరి నీటిని తీసుకెళ్లి వంశధార నదితో

➤ మిగతా 8వ పేజిలో..

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## నీటి శుద్ధి కర్మాగారం పేరు...

**నిర్లక్ష్యంతో నిలిచిన తీరు...**



నిర్మాణాలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, నాయకులు

**కావలి (మీ తీర్పు ):** పేరుకే నేటి శుద్ధి కర్మాగారం అని పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో నిలిచిపోయిన తీరు కావలి పట్టణంలోని 12 వార్డులో అసంపూర్తిగా మూలనపడ్డ మురుగునీటి శుద్ధి కర్మాగారాన్ని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో నిర్మాణం ప్రారంభమై 80 శాతం పూర్తయి. ఇప్పుడు నిధులు లేకపోవడంతో అసంపూర్తిగా నిలిచిపోవడం జరిగిందన్నారు. పారిశుధ్య లోపం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల నుంచి వస్తున్న మురుగునీరు ఇక్కడికి చేరి పక్కనే ఉన్న పాపిరెడ్డి చెరువులోకి చేరడం వల్ల ఆ ప్రాంతపు వాసులు పారిశుధ్యం వల్ల ఇబ్బందులు పడతారన్నారు. స్థానిక పాలకవర్గం అధికారుల అలసత్వం వల్లే ఈ పనులు నిలిచిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేని ప్రయాణం- ప్రాణాలకు ప్రమాదం

**కావలి (మీ తీర్పు ):**
రోడ్డు ప్రమాదాల్లో తలకు తీవ్రగాయాలే మృత్యువునకు ప్రధాన కారణమని ద్విచక్ర వాహన దారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని గ్రామీణ ఎస్సై ఇంద్రసేనారెడ్డి సూచించాడు. మండల పరిధిలోని జాతీయ రహదారి వద్ద శుక్రవారం వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. హెల్మెట్ పోలీసుల భయంతో కాకుండా స్వీయ రక్షణ కోసం ధరించాలని తెలిపారు. హెల్మెట్ ప్రమాదాలను పూర్తిగా నివారించకపోయినా ప్రమాదం జరిగినప్పుడు తలకు తగిలే తీవ్ర గాయాల నుంచి రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం లాంటి నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లు పట్టివేత

**కావలి (మీ తీర్పు):** కావలి మండల పరిధిలోని మన్నంగి దీన్నే చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మూడు టిప్పర్లను, ఒక జెసిబి ని కావలి ఇరిగేషన్ ఏ ఈ హరీష్ కుమార్ సిబ్బందితో కలిసి శుక్రవారం స్వాధీన పరుచుకున్నారు. దీనిపై కావలి గ్రామీణ ఎస్సై ఇంద్రసేనారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉలవపాళ్ళ రామన్న చెరువులో అక్రమంగా రొయ్యల గుంటలు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**కావలి (మీ తీర్పు ):** ఉలవపాళ్ళ రామన్న చెరువులో అక్రమంగా రొయ్యల గుంటలు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవారం కావలిలోని ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం ఆర్డిఓకిఅందచేసారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ ఉలవపాళ్ళ రామన్న చెరువులో ఇటీవల రాజకీయ ఆదిపత్యం గల నాయకులు చెరువును 100 ఎకరాల దాకా ఆక్రమించి 15 ఎకరాలు 15 ఎకరాల చొప్పున 30 ఎకరాలలో రొయ్యలగుంటలు, 30 ఎకరాలలో చేపల గుంటలు, హేచరీ, నాలుగు కోట్ల రూపాయిలతో సగం ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. దీనికి సంబంధించిన నీరు చెరువులోకి వదలడం వలన ఉలవపాళ్ళ, తిప్ప, అల్లి మడుగు, ఆగ్రహారం అనేక గ్రామాలలో సింగపేట తదితర గ్రామాలలో 4వేల ఎకరాల దాకా నష్టం జరుగుతుందన్నారు. రొయ్యల గుంటల నీరు, చేపలగుంట నీరు, హేచరి నీరు అన్ని చెరువులోకి వదలడం వలన చెరువు కింద ఉన్న పంట పొలాలను నాశనం అవుతున్నాయని తెలిపారు. పంటలు పండవని తెలిపారు. ఇలాంటి వ్యక్తులను రాజకీయ నాయకులు ప్రోత్సహించడం తగదన్నారు. 4వేల మంది సన్న చిన్నకార రైతుల నోట్లో తహశీల్దార్ మట్టి కొడుతున్నారని తెలిపారు. ఇంత పెద్ద నిర్మాణాలు చేపడుతున్నప్పుడు అల్లూరు తాసిల్దార్ కి తెలియకుండా ఉందన్నారు. అందరు కలిసి 4వేల మంది రైతుల నోట్ల మట్టి కొడుతున్నారని తెలిపారు. ఆర్డిఓ మౌనంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో చౌటూరి లక్ష్మయ్య, జొన్నవాడ బాబు, ఆరవ శ్రీనివాసులు, పాలేటి శ్రీనివాసులు, జొన్నవాడ మస్తానయ్య, నారుబోయిన లక్ష్మి నర్సు, కె నరసింహరావు పాల్గొన్నారు.

### మంత్రి సత్యకుమార్ యాదవ్ కు బీజేపీ కీలక బాధ్యతలు

**అమరావతి** ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బీజేపీ అధిష్ఠానం కీలకమైన ప్రాధాన్యాన్ని అప్పగించింది. ప్రధానమంత్రి మోదీ 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా ఆయనను నియమించింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా బీజేపీ, ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో విస్తృత ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ప్రజాసేవ, దేశాభివృద్ధి సహా 'వికసిత్ భారత్--2047' సంకల్పాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఇందులో భాగంగా 'ఆశీర్వాద్ కా దియా', 'నమో సేవా గాథ', 'ఆంగన్ కా ఉత్సవ్', 'కహానీ బద్లావ్ కి', 'సేవా జ్యోతి యాత్ర' వంటి వినూత్న ప్రజా భాగస్వామ్య సేవలను ప్రజల ముందుకు తీసుకురానున్నారు. దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాల సమన్వయం, అమలు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ బాధ్యతలను మంత్రి సత్యకుమార్ దగ్గరుండి చూడనున్నారు. ఈ పర్యటనలో భాగంగా తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జరగనున్న రాష్ట్రవ్యాప్త వర్క్ షాప్ కు మంత్రి సత్యకుమార్ హాజరవుతున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సేవా సంకల్ప్ అభియాన్‌ను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ, వ్యూహాలపై ఆయన అక్కడ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు.

# ప్రాణమిచ్చేంతగా పని చేశా..

**ప్రాణం తీసేలా చూస్తున్నారు..**

**44 ఏళ్ల రాజకీయ జీవితంలో**

**పార్టీ నాయకులతోనే ప్రాణహాని ఉందని ఆవేదన**




**కావలి (మీ తీర్పు ):** తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన రోజు నుండి నేటి వరకు పార్టీ కోసం శ్రమిస్తున్న తనపైనే అబద్ధపు అభియోగాలు మోపుతూ మానసికంగా తనను స్థానిక ఎమ్మెల్యే డివి కృష్ణారెడ్డి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తన వల్ల ప్రాణహాని ఉందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొట్లగుంట శ్రీహరి నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని జర్నలిస్టు క్లబ్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 1982 నుంచి నేటి వరకు పార్టీ కోసం శ్రమిస్తూ, తనని నమ్ముకున్న ప్రజల కోసం సేవలు అందిస్తున్న తనపైనే నేరాలు మోపడం చాలా బాధాకరంగా ఉందన్నారు. పార్టీ కోసం శ్రమిస్తూ వైకాపా ప్రభుత్వంలో ఎనిమిది కేసులు బనాయించిన భయపడకుండా స్థానిక ఎమ్మెల్యే డివి.కృష్ణారెడ్డి విజయం కోసం రాత్రింబవళ్లు కష్టపడ్డాను అని తెలిపారు. తాను ఎమ్మెల్యేనుంచి రూ.50 లక్షలు అడిగినట్లు అసత్య ప్రచారాలు చేస్తున్నారని తాను ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఇచ్చినట్లుగా తన ఇష్ట దైవమైన శ్రీ గురు రాఘవేంద్ర స్వామి పై ప్రమాణం చేస్తే తాను కూడా శ్రీ వెంకటేశ్వర స్వామి, ముసునూరు మహాలక్ష్మి అమ్మవారి ఆలయాల వద్ద ప్రమాణం చేయడానికి సిద్ధమని అన్నారు. ముసునూరు గ్రామ దేవత మహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి ఎండోమెంట్ అనుమతులు రావడంతో సుమారు 34 లక్షలు చెల్లించి శంకుస్థాపనకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఆహ్వాన పత్రికలో తన పేరు లేదన్న నెపంతో ఎమ్మెల్యే అందరి ముందే కమిటీ సభ్యులపై విరుచుకుపడి అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ తో మాట్లాడి కమిటీని రద్దు చేయడమే కాకుండా ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించిన వైకాపా నేతలను పిలిపించుకొని నూతన కమిటీకి శ్రీకారం చుట్టి ఆలయ నిర్మాణాన్ని నిలిపివేశారని ఆరోపించాడు. వైకాపా నుంచి వచ్చిన నాయకులకు పదవులు.. పార్టీని నమ్ముకున్న తనపై వేధింపులు గురి చేయటం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## అభివృద్ధి పేరుతో పేదల నివాసాలు..షాపులు ధ్వంసం

**కావలి (మీ తీర్పు ):**
ఎన్నో ఏళ్లుగా అదే ప్రాంతంలో నివాసాలు ఉంటూ, చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద ప్రజల నివాసాలు, షాపులను ముందస్తు సమాచారం ఇవ్వకుండా తొలగించడం అన్యాయమని వైకాపా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధి లోని తుమ్మలపెంట ప్రధాన సెంటర్ లో తొలగించిన పేదల దుకాణాలు, నివాసాలను గురువారం ఆయన యన పరిశీలించి బాధితులతో మాట్లాడారు. పేదల కడుపు కొట్టి చేసే అభివృద్ధిని ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని అన్నారు. అభివృద్ధి అందరికీ అవసరమే కానీ పేదల జీవనోపాధిని దెబ్బతీసే విధంగా చర్యలు తీసుకోవడం బాధాకరంగా ఉందన్నారు. బాధితులకు న్యాయం జరగకపోతే వైకాపా న్యాయం జరిగే వరకు ప్రజా పోరాటం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ వాయుల తిరుపతి పార్టీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు ఆందోళన

**కావలి (మీ తీర్పు ):**
ఏపీపీటిడి ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కమిటీ పిలుపు మేరకు జిల్లా ప్రజా రవాణా అధికారి అనుసరిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కావలి ఆర్టీసీ డిపోలో శుక్రవారం రెండవ రోజు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.
ఉదయం 5 గంటల నుంచి ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. 11 గంటలకు డిపో ప్రాంగణంలో గెట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి.శీనయ్య మాట్లాడుతూ హెడ్ ఆఫీస్ జారీ చేసిన నిబంధనలను తూచా తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఇష్టానుసారం గా కాకుండా సీనియారిటీ ప్రాతిపదికన కేటాయించాలని కోరారు. ఉద్యోగ భద్రత మార్గదర్శకాలను అమలు చేయాలని అన్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు తమ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగులపై ఒత్తిడి పెంచే విధానాలను విడనాడాలని, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ప్రవర్తన మార్చుకోవాలి సమాజంలో గౌరవంగా జీవించాలి

**కావలి (మీ తీర్పు ):** చెడు ప్రవర్తన మార్చుకొని సమాజంలో గౌరవంగా జీవించాలని కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి గీత వాణి తెలిపారు. పట్టణంలోని సబ్ జైల్ లో శనివారం కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేసిన తప్పులకు గుణపాఠం నేర్చుకొని జైలు జీవితం అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి బాధ్యతాయుతంగా జీవించాలని, భవిష్యత్తులో మంచి మార్గంలో నడవాలని సూచించారు. మారకద్రవ్యాలు వాడడం వల్ల ఆరోగ్యం, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు దెబ్బ తినడంతో పాటు భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని తెలిపారు. చట్టపరమైన హక్కులు న్యాయ సహాయ తదితర అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయి ప్రసాద్, లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి, జైల్ సూపరిన్ టెండెంట్ చిన్న సుబ్బయ్య, లోక్ అదాలత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి

## చిరు వ్యాపారులకు తక్షణమే న్యాయం చేయాలి

**కావలి (మీ తీర్పు ):** మండల పరిధిలోని తుమ్మలపెంట గ్రామం వద్ద ఇటీవల కాలంలో తొలగించిన దుకాణాల చిరు వ్యాపారులకు నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్ కోరారు. సోమవారం కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎలీషా బాబు కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా వివిధ రకాల వ్యాపారాలు నిర్వహిస్తూ వారి కుటుంబాలను పోషించుకుంటున్న వారి పరిస్థితిని పరిగణలోకి తీసుకోకుండా దుకాణాలను తొలగించడం వల్ల అనేక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
తొలగింపు వల్ల నష్టపోయిన ప్రతి వ్యాపారిని గుర్తించి వారు తమ జీవనోపాధిని తిరిగి కొనసాగించుకునేందుకు అనువైన ప్రదేశాల్లో ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి వెంకటేశ్వర్లు గౌడ్, తిరుపతిరావు, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, శివ శీనయ్యలు తదితరులు పాల్గొన్నారు.



మీ తీర్పు
నిజం మా ధర్మం

## జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్





**నాయుడుపేట (మీతీర్పు):**
నాయుడుపేట మండలం, పుదూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.
తనిఖీలో భాగంగా ఆయన పాఠశాల ఆవరణను పరిశీలించి పలు సూచనలు చేశారు: పరిశుభ్రత: పాఠశాల ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులను, సిబ్బందిని ఆదేశించారు. భద్రత: పాఠశాల ఆవరణలోకి కుక్కలు మరియు ఇతర జంతువులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (ఎవీ) శివప్రసాద్ పాఠశాల అవసరాల నిమిత్తం టైల్స్ (ఆశ్రీవం) మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఇందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సమస్యను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డీఓ దేవేందర్ రెడ్డి, నాయుడుపేట తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గరాజపట్నం పోర్టు నిర్మాణానికి భూసేకరణ గ్రామాలలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పరిశీలన

**దుగ్గరాజపట్నం పోర్టు భూసేకరణ లో**

**భాగంగా రైతులందరికీ న్యాయమైన నష్టపరిహారం అందిస్తాం**





**వాకాడు(మీతీర్పు):** దుగ్గరాజపట్నం పోర్టు భూసేకరణలో భాగంగా రైతులందరికీ న్యాయమైన నష్టపరిహారం అందిస్తామని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ రైతులకు హామీ ఇచ్చారు. బుధవారం దుగ్గరాజపట్నం పోర్టు భూసేకరణకు సంబంధించి తుపిలి పాల్యం, పాతేటిపాలెం, పామంజి, వాలమేడు గ్రామాల్లో జిల్లా కలెక్టర్ సూళ్ళూరుపేట ఆర్డీఓ దేవేంద్ర రెడ్డితో కలసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా దుగ్గరాజపట్నం పోర్టు భూసేకరణ పరిధిలోకి వచ్చే గ్రామస్తులు, రైతులతో జిల్లా కలెక్టర్ చర్చించారు, రైతులు, స్థానిక ప్రజల సలహాలు, సూచనలు స్వీకరించారు. భూసేకరణ వల్ల వారికి ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వాగర్రు రెవెన్యూ పరిధిలోని తూపిలిపాలెం మత్స్యకారుల భూములను సేకరణ నుండి మినహాయించాలని వచ్చిన విజ్ఞప్తిని పరిశీలిస్తామని తెలిపారు. పామంజితో పాటు నాలుగు గ్రామాల్లో రొయ్యల చెరువుల రైతుల నుండి వచ్చిన విజ్ఞప్తులను స్వీకరించారు. హెక్టారుకు సుమారు రూ.10 లక్షల వరకు వ్యయం చేసి రొయ్యల చెరువులను అభివృద్ధి చేసుకున్నందున, భూసేకరణలో వాటికి కూడా తగిన పరిహారం చెల్లించాలని రైతులు కోరారు. ఏ ఒక్క గ్రామాన్ని లేదా ఊరిని ఖాళీ చేయించడం జరగదని, గ్రామాలు యథాతథంగా ఉంటాయని, వాటి మధ్యలో ఉన్న సుమారు 2,000 ఎకరాలకు పైగా భూమిని మాత్రమే సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రామసభలు పూర్తయ్యాయని, రాబోయే రెండు నెలల్లో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు వేగవంతం చేస్తామని అధికారులు వెల్లడించారు. భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే డ్రాఫ్ట్ స్టేజ్ కి చేరుకుందని, స్థానికుల నుంచి వచ్చిన అభ్యంతరాలన్నింటినీ పరిశీలించి, తగిన పరిష్కారం చూపుతామన్నారు. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం ప్రతి ఒక్కరికీ సంతోషకరమైన, మెరుగైన పరిహార రేటును అందిస్తామన్నారు. సూళ్లూరుపేట ఆర్డిఓ దేవేందర్ రెడ్డి,వాకాడు మండల తాసిల్దార్ సైదిక్బాల్, డిప్యూటీ తాసిల్దార్ రఫీ, మండల సర్వేయర్. రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా

**కావలి ( మీ తీర్పు) :** ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు మన్నెమాల సుకుమార్ రెడ్డి, అలహరి సుధాకర్, సిద్దు ల ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో కేక్ కటింగ్‌లు, అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు చేపట్టారు.
పవన్ కళ్యాణ్ అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు ఆహారం, పండ్లు, దుస్తులు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పలుచోట్ల భారీ కేక్‌లను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సేవే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ మరింత విజయవంతంగా ముందుకు సాగాలని, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని కోరుతూ అభిమానులు, కార్యకర్తలు ప్రత్యేకంగా ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



**సుకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

## మహానేత రాజన్నకు నాయుడుపేట రాజన్న పాలాభిషేకం

**మొదటిపేజీ తరువాయి..** కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ అగ్రనేత కామిరెడ్డి రాజారెడ్డి, జిల్లా వైస్సార్సీపీ ఉపాధ్యక్షుడు మద్దాలి సోమశేకర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి,మాజీ జిల్లా ఎస్సీఎస్టీ అట్రాసిటీ మనట్రింగ్ కమిటీ సభ్యులు,యువనేత మావిళ్ళపాటి మహేష్, నాయుడుపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, వైస్సార్సీపీ నేతలు చదలవాడ కుమార్, దారా రవి, పాపరెడ్డి చంద్రారెడ్డి, చిన్నా(గౌతమ్),ముని ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు జోరు.... సిబ్బంది లేరు....ఇదే పోలీస్ శాఖ తీరు..

**కావలి సబ్ డివిజన్ పరిధిలో పరిస్థితి ఇలా...**



పట్టణంలో పెరిగిన ట్రాఫిక్

కావలి ఒకటో పట్టణం లో 60 మంది ఇబ్బందికి గాను, 42 మంది సిబ్బంది ఉన్నారు, 21 మంది సిబ్బంది కావాల్సి ఉంది. ఉదయగిరి స్టేషన్ లో 39 మంది ఇబ్బందికి గాను, 20 మంది సిబ్బంది ఉన్నారు, 19 మంది సిబ్బంది కావాల్సి ఉంది. సీతారామపురం పోలీస్ స్టేషన్ లో 27 మంది సిబ్బంది గాను, ప్రస్తుతం14 మంది సిబ్బంది ఉన్నారు,13 మంది సిబ్బంది కావలసి ఉంది. కొండాపురం పోలీస్ స్టేషన్లో 28 మంది సిబ్బంది గాను, 15 సిబ్బంది ఉన్నారు,13 మంది సిబ్బంది కావలసి ఉంది.

వరికుంటపాడు పోలీస్ స్టేషన్ లో 27 మంది సిబ్బందికి గాను, 15 మంది సిబ్బంది ఉన్నారు, 12 మంది సిబ్బంది కావలసి ఉంది.

కలిగిరి పోలీస్ స్టేషన్ లో 32మంది సిబ్బందికి గాను, 20 మంది సిబ్బంది ఉన్నారు,12 మంది సిబ్బంది కావలసి ఉంది.

వింజమూరు పోలీస్ స్టేషన్ లో 27 మంది సిబ్బంది కిగాను, 16 మంది సిబ్బంది ఉన్నారు, 11 మంది సిబ్బంది కావలసి ఉంది.

దుత్తలూరు పోలీస్ స్టేషన్ లో 27మంది సిబ్బందికి గాను,16 మంది సిబ్బంది ఉన్నారు,12 మంది సిబ్బంది కావలసి ఉంది.

అల్లూరు పోలీస్ స్టేషన్ లో 28 మంది సిబ్బందికి గాను,18 మంది సిబ్బంది ఉన్నారు,10 మంది సిబ్బంది కావలసి ఉంది.

దగదర్తి పోలీస్ స్టేషన్ లో 27 మంది సిబ్బందికి గాను,19 మంది సిబ్బంది ఉన్నారు,8 మంది సిబ్బంది కావలసి ఉంది.

కావలి రెండవ పట్టణం పోలీస్ స్టేషన్లో 54 మంది సిబ్బందికి గాను,47 మంది సిబ్బంది ఉన్నారు,7 మంది కావలసి ఉంది.

జలదంకి పోలీస్ స్టేషన్ లో 28 మంది సిబ్బందికి గాను,25 మంది సిబ్బంది ఉన్నారు,ముగ్గురు సిబ్బంది కావలసి ఉంది.

కావలి గ్రామీణం పోలీస్ స్టేషన్ లో 45 మంది సిబ్బందికి గాను,44 మంది సిబ్బంది ఉన్నారు,ఒకరు కావలసి ఉంది.

బిట్రగుంట పోలీస్ స్టేషన్ లో 32 సిబ్బందికి గాను,31మంది సిబ్బంది ఉన్నారు,ఒకరు కావలసి ఉంది.

**నామమాత్రంగా గస్తీ...**

సిబ్బంది కొరత ఉండటం వల్ల రాత్రి సమయాల్లో గస్తీలు నామమాత్రంగా జరుగుతున్నాయి. రాత్రి సమయాల్లో వీధుల్లో పోలీసులు పహారా కాయాలి . వద్దు పోయాక తెల్లవారే వరకు వారికి కేటాయించిన డ్యూటీలో గస్తీ తిరగాలి. పట్టణ పరిసర ప్రాంతాల్లోని ప్రధాన రహదారులు, మార్కెట్లు, కాలనీలు, నిర్మానుష ప్రాంతాలు, ప్రదీప్ ప్రాంతాల్లో పోలీసుల గస్తీ మరింత పెంచాల్సిన అవసరం ఉంది. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ప్రజల భద్రత విషయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని ప్రజలు అంటున్నారు. గస్తీని పెంచి, నేర్పిస్తులపై కఠిన చర్యలు తీసుకొని ప్రజల్లో భద్రతాభావాన్ని కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

**ఉన్నతాధికారులకు నివేదించారు : వివి రమణ కుమార్, డిఎస్పి, కావలి.**

సిబ్బంది కొరత పై ఉన్నతాధికారులకు నివేదికలు పంపడం జరిగింది. మా పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బందితో సేవలు అందిస్తాం.

## చంద్రబాబు అపర భగీరథుడు

**ఏపీ సస్యశ్యామలం కాబోతోంది**

**స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి**

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో నదుల అనుసంధానం, సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణతో నిజమైన భగీరథ ప్రయత్నం జరుగుతోందని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి కొనియాడారు. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ప్రారంభించారని... పోలవరం కాలువను కూడా ప్రారంభించబోతున్నారని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ఘట్టాలతో రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొందని, గోదావరి-కృష్ణా నదుల అనుసంధానంతో ఏపీ సస్యశ్యామలం కాబోతోందని హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కూటమి ప్రభుత్వం ప్రాజెక్టుల క్యాలెండర్‌ను విడుదల చేసిందని, అందులో కేటాయించిన 36 ప్రాజెక్టుల్లో ఏకంగా 14 ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంతానికే చెందడం సీమ పట్ల చంద్రబాబుకు ఉన్న అంకితభావానికి నిదర్శనమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష వైసీపీపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ రాయలసీమ ప్రాజెక్టులకు కనీసం రూ.2,000 కోట్లు కూడా ఖర్చు చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. కుప్పంకు నీళ్లిచ్చామని చెప్పి ట్యాంకర్లతో నీటిని తెచ్చి డ్రామాలు ఆడారని.. కానీ చంద్రబాబు మాత్రమే నిజంగా కుప్పంకు నీటిని తీసుకెళ్లారని గుర్తుచేశారు. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లకు గ్రీజ్ కూడా పూయలేని చేతకానితనంతో నాటి ప్రభుత్వం విపత్తును కొనితెచ్చిందని విమర్శించారు. టీబీ డ్యామ్ గేట్లను యుద్ధప్రాతిపదికన మార్చి నీటి నిల్వపై భరోసా కల్పించింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. వైసీపీని 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణించిన పట్టాభి... వారు క్రెడిట్ చోరీ డిజార్డర్ తో బాధపడుతున్నారని ఎద్దేవా చేశారు. రివర్స్ టెండరింగ్ పేరిట వేల కోట్లు దోచుకుని, పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతినడానికి, పనులు 17 నెలలు నిలిచిపోవడానికి జగనే కారణమని ఆరోపించారు. జగన్ హయాంలో 'జలయజ్ఞం' కాస్త 'ధనయజ్ఞం'గా మారిందని... అనుమతులు లేని రాయలసీమ లిఫ్ట్ పేరుతో మట్టి పనుల కింద వైసీపీ నేత పెద్దిరెడ్డికి రూ.1,000 కోట్లు దోచిపెట్టారని మండిపడ్డారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులను చూసి ఓర్వలేకనే వైసీపీ నేతలు కడుపుమంటతో అల్లాడిపోతున్నారని అన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# సైబర్ భద్రతపై అవగాహన

**పోస్టర్‌ను ఆవిష్కరించిన వరంగల్ పోలీస్ కమిషనర్**



**హనుమకొండ :**

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా రూపొందించిన సైబర్ భద్రత అవగాహన పోస్టర్‌ను బుధవారం వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్ ఆవిష్కరించారు.వినాయకుడి నుంచి సైబర్ భద్రత పాఠాలు' అనే సందేశంతో రూపొందించిన పోస్టర్‌లో సైబర్ మోసాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వినూత్నంగా వివరించారు. వినాయకుడి పెద్ద చెవులు ప్రతి విషయాన్ని జాగ్రత్తగా వినాలని, చిన్న కళ్లతో నిశితంగా గమనించాలని, పెద్ద తలతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నట్లుగా పోస్టర్‌లో అవగాహన కల్పించారు. అత్యాశ, భయం, తొందరపాటు వంటి భావోద్వేగాలను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మలుచుకుంటారని, ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని సీపీ సూచించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు, ఈ-మెయిల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం, గుర్తుతెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం చేయవద్దన్నారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం/డెబిట్ కార్డు సమాచారం, పాస్‌వర్డ్‌లు, ఓటీపీ, పిన్ వంటి రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని స్పష్టం చేశారు.ఆన్‌లైన్ ఉద్యోగాలు, పెట్టుబడులు, రుణాలు, బహుమతులు, లాటరీల పేరుతో వచ్చే ఆకర్షణీయమైన ప్రకటనలను నమ్మి మోసపోవద్దని సూచించారు. సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దన్నారు. ఖాతాల భద్రత కోసం బలమైన పాస్‌వర్డ్‌లు ఏర్పాటు చేసుకుని టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ వినియోగించాలని తెలిపారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని, www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. మోసం జరిగిన వెంటనే స్పందిస్తే డబ్బును తిరిగి పొందే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైం స్టేషన్ ఏసీపీ వెంకటరమణ, సీఎసి బి 2 ఏసీపీ జానీ నర్సింహులు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్. ఐలు చరణ్, శివ పాల్గొన్నారు.

# అద్దె బకాయిలపై సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం

**-మూడేళ్లుగా అద్దె,విద్యుత్ బిల్లులు చెల్లించలేదని ఇంటి యజమాని ఆరోపణ**

**-కార్యాలయాన్ని మార్కెట్‌యార్డుకు తరలించడంపై అభ్యంతరం**






**వేములవాడ :**

అద్దె బకాయిలు చెల్లించకుండానే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఖాళీ చేసి వేరే ప్రాంతానికి తరలించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారంటూ ఇంటి యజమాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం వేములవాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం వేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.ఇంటి యజమాని తెలిపిన వివరాల ప్రకారం.. గత మూడేళ్లుగా నెలకు రూ.60 వేల చొప్పున అద్దె బకాయి ఉందని, అదేవిధంగా సుమారు రూ.2 లక్షల విద్యుత్ బిల్లు కూడా చెల్లించాల్సి ఉందని ఆరోపించారు. ఈ బకాయిలను చెల్లించకుండా కార్యాలయాన్ని ఖాళీ చేసి మార్కెట్‌యార్డుకు తరలించడం సరికాదని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ నెల 3న కార్యాలయాన్ని మార్కెట్‌యార్డుకు తరలించనున్నట్లు సమాచారం అందిందని, ముందుగా తనకు రావాల్సిన అద్దె, విద్యుత్ బకాయిలను పూర్తిగా చెల్లించిన తర్వాతే కార్యాలయాన్ని ఖాళీ చేయాలని యజమాని డిమాండ్ చేశారు.తనకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అద్దె బకాయిల వ్యవహారంపై యజమాని కార్యాలయానికి తాళం వేయడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అధికారులు ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారన్నది చర్చనీయాంశంగా మారింది.

# దుగ్గరాజపట్నం పోర్టు నిర్మాణానికి భూసేకరణ గ్రామాలలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పరిశీలన

**దుగ్గరాజపట్నం పోర్టు భూసేకరణ లో భాగంగా రైతులందరికీ న్యాయమైన నష్టపరిహారం అందిస్తాం**

**వాకాడు(మీతీర్పు):**

దుగ్గరాజపట్నం పోర్టు భూసేకరణలో భాగంగా రైతులందరికీ న్యాయమైన నష్టపరిహారం అందిస్తామని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ రైతులకు హామీ ఇచ్చారు.బుధవారం దుగ్గరాజపట్నం పోర్టు భూసేకరణకు సంబంధించి తుపిలి పాల్యం, పాతేటిపాలెం, పామంజి, వాలమేడు గ్రామాల్లో జిల్లా కలెక్టర్ సూళ్ళూరుపేట ఆర్డీఓ దేవేంద్ర రెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు.

ఈ సందర్భంగా దుగ్గరాజపట్నం పోర్టు భూసేకరణ పరిధిలోకి వచ్చే గ్రామస్తులు, రైతులతో జిల్లా కలెక్టర్ చర్చించారు, రైతులు, స్థానిక ప్రజల సలహాలు, సూచనలు స్వీకరించారు. భూసేకరణ వల్ల వారికి ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వాగర్రు రెవెన్యూ పరిధిలోని తూపిలిపాలెం మత్స్యకారుల భూములను సేకరణ నుండి మినహాయించాలని వచ్చిన విజ్ఞప్తిని పరిశీలిస్తామని తెలిపారు. పామంజితో పాటు నాలుగు గ్రామాల్లో రొయ్యల చెరువుల రైతుల నుండి వచ్చిన విజ్ఞప్తులను స్వీకరించారు. హెక్టారుకు సుమారు రూ.10 లక్షల వరకు వ్యయం చేసి రొయ్యల చెరువులను అభివృద్ధి చేసుకున్నందున, భూసేకరణలో వాటికి కూడా తగిన పరిహారం చెల్లించాలని రైతులు కోరారు. ఏ ఒక్క గ్రామాన్ని లేదా ఊరిని ఖాళీ చేయించడం జరగదని, గ్రామాలు యథాతథంగా ఉంటాయని, వాటి మధ్యలో ఉన్న సుమారు 2,000 ఎకరాలకు పైగా భూమిని మాత్రమే సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రామసభలు పూర్తయ్యాయని, రాబోయే రెండు నెలల్లో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు వేగవంతం చేస్తామని అధికారులు వెల్లడించారు.







భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే డ్రాఫ్ట్ స్టేజ్ కి చేరుకుందని, స్థానికుల నుంచి వచ్చిన అభ్యంతరాలన్నింటినీ పరిశీలించి, తగిన పరిష్కారం చూపుతామన్నారు. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం ప్రతి ఒక్కరికీ సంతోషకరమైన, మెరుగైన పరిహార రేటును అందిస్తామన్నారు. సూళ్లూరుపేట ఆర్డిఓ దేవేందర్ రెడ్డి,వాకాడు మండల తాసిల్దార్ సైదిక్బాల్, డిప్యూటీ తాసిల్దార్ రఫీ, మండల సర్వేయర్. రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన వైఫల్యాలపై ఉప్పల్‌లో బీఆర్ఎస్ భారీ ధర్నా

**-గాడిదలతో నిరసన.. 420 అడుగుల బ్యానర్ ప్రదర్శన**

**-ప్రజా సమస్యలపై పోరాటం.. ప్రజల పక్షాన బీఆర్ఎస్: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**






**ఉప్పల్ :**

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఉప్పల్ ఎక్స్ రోడ్డులో భారీ ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు చేపట్టిన ఈ నిరసన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆందోళనలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిరసనలో భాగంగా గాడిదలతో ఆందోళన చేపట్టడంతో పాటు 420 అడుగుల భారీ బ్యానర్‌ను ప్రదర్శించారు. అలాగే బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం జరిగే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి నియోజకవర్గ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ నగర్ లో ఘనంగా వెంకటేశ్వర మెస్ ప్రారంభం..

**అనిల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ నాయకులు..**



**చిగురుమామిడి :**

కరీంనగర్ నగర నడిబొడ్డున సరికొత్త రుచులతో సరికొత్త వ్యాపార సంస్థ అందుబాటులోకి వచ్చింది. చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన యువకుడు దోనపాటి అనిల్ రెడ్డి కరీంనగర్ నగరంలోని గణేష్ నగర్,అతిథి హోటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన వెంకటేశ్వర మెస్ అండ్ టిఫిన్ సెంటర్,ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభించారు.ఈ శుభసందర్భాన్ని పురస్కరించుకుని చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందే సురేష్,ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి చిట్టమల్ల రవీందర్,చిగురుమామిడి రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పన్యాల నాగిరెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు పశ్చిమట్ల అజయ్ కుమార్ గౌడ్,తదితర ప్రముఖులు విచ్చేసి నూతన హోటల్‌ను సందర్శించారు.నిర్వాహకుడు దోనపాటి అనిల్ రెడ్డిని శాలువాతో సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. నగర ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భవిష్యత్తులో మరిన్ని శాఖలను విస్తరించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు పచ్చిమట్ల అజయ్,రెడ్డి ఐక్యవేదిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోటు మల్లారెడ్డి,బండ ప్రమోద్ రెడ్డి, పచ్చిమట్ల మధు,పులి శ్రీనివాస్, జక్కుల మల్లేష్‌లతో పాటు ముదిమాణిక్యం గ్రామ ప్రముఖులు,యువకులు, వర్తక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని అనిల్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# 420 హామీలు.. 6 గ్యారంటీలపై ప్రజలకు బాకీ కార్డుల పంపిణీ

**- కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ నేతల నిరసన..**

**ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేసిన నాయకులు**



**కూకట్ పల్లి :**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో ఆ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలను గుర్తు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిబాబా ఆధ్వర్యంలో ప్రజలకు కాంగ్రెస్ హామీలకు సంబంధించిన 'బాకీ కార్డులు' అందజేశారు. ఈ కార్యక్రమం శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు సమక్షంలో నిర్వహించారు. నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని ప్రజలకు బాకీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ బాకీ కార్డుల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్

**-కోహెడ ఎస్ఐ పి.అభిలాష్**



**కోహెడ :**
కోహెడ మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు మంగళవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ఓ ట్రాక్టర్ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి, సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కోహెడ ఎస్ఐ పి. అభిలాష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తంగళ్లపల్లి గ్రామ సమీపంలోని మోయతు మ్మెద వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో కోహెడ పోలీసులు గుండారెడ్డిపల్లి గ్రామ శివారులో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మహీంద్రా యూవోటెక్ ట్రాక్టర్ (టీఎస్--36--టీ--3639), ట్రాలీ (టీఎస్--36--8201)ను గుర్తించి సీజ్ చేశారు. వాహనాన్ని నడుపుతున్న తంగళ్లపల్లి గ్రామానికి చెందిన మౌటం ప్రశాంత్ (20) వద్ద ఇసుక రవాణాకు సంబంధించిన ఎలాంటి అధికారిక అనుమతులు లేకపోవడంతో అతనిపై కేసు నమోదు చేశారు. అనంతరం ట్రాక్టర్ను కోహెడ పోలీస్స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి. అభిలాష్ మాట్లాడుతూ.. మండలంలో అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## అశోక్ నగర్ గ్రామ పంచాయతీని సందర్శించిన డిపిఓ



**లక్ష్మీదేపల్లి**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం అశోక్ నగర్ గ్రామపంచాయతీని సందర్శించిన జిల్లా పంచాయతీ ఆఫీసర్ బుధవారం ఉదయం 10.00 గంటలకు లక్ష్మీదేవి పల్లి మండలం అశోక్ నగర్ కాలనీ గ్రామ పంచాయతీ ని సందర్శించి రికార్డులు తనికీ చేశారు. నర్సరి, వైకుంఠ ధామం, డంపింగ్ షెడ్, పల్లే ప్రకృతి వనం, క్రీడా మైదానం, వివో బిల్డింగ్ భవన నిర్మాణం పనులు పరిశీలించారు. నూతన పంచాయతీ భవనం నిర్మాణం పనులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా డీపీఓ, సర్పంచ్ జర్పుల దేవి, కి పంచాయతీ కార్యదర్శి కి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. నిత్యం అన్ని పనులు జరిగేలా చూడాలని వారు . లక్ష్మీదేవిపల్లి మండల ఎంపీవో కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ సమస్యలపై ఎంపీ ఈటల రాజేందర్కు కంచి మహేందర్ వినతి

**- బ్రిడ్జి నిర్మాణం,శ్మశానవాటిక అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలని విజ్ఞప్తి**

**కూకట్ పల్లి :**
ఫతేనగర్ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గారి దృష్టికి బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ తీసుకెళ్లారు. ఫతేనగర్లో పర్యటించిన ఎంపీ ఈటల రాజేందర్కు స్థానిక సమస్యలను కాంచి మహేందర్ వివరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారం కోరిన కాంచి మహేందర్ ఫతేనగర్లో చాలాకాలంగా స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న బ్రిడ్జి సమస్యను కాంచి మహేందర్ ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లారు. వంతెన సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన వివరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ కూడా సమస్య తీవ్రతను ఎంపీకి వివరించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాల్సిన అవసరం ఉందని వారు కోరారు. స్థానికుల సమస్యలను సావధానంగా విన్న ఎంపీ ఈటల రాజేందర్ స్పందిస్తూ, బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన చర్యలను త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చారు. అవసరమైన ప్రక్రియను పూర్తి చేసి భూమిపూజ



నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

**- శ్మశానవాటిక సమస్యలపై ఎంపీకి వివరాలు**

అనంతరం కాంచి మహేందర్తో కలిసి ఎంపీ ఈటల రాజేందర్ పాత విమానాశ్రయం ప్రాంతంలోని శ్మశానవాటికను సందర్శించారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో శ్మశానవాటిక అభివృద్ధి కోసం కొన్ని పనులు ప్రారంభమైనప్పటికీ అవి పూర్తికాకపోవడంతో ప్రజలకు పూర్తిస్థాయి సౌకర్యాలు అందుబాటులోకి రాలేదని కాంచి మహేందర్ ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ సమస్య పరిష్కారంపై తగిన శ్రద్ధ చూపడం లేదని, దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. శ్మశానవాటికలో మిగిలిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని ఎంపీని కోరారు. అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తాం: ఈటల రాజేందర్ స్థానిక సమస్యలపై స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా బ్రిడ్జి నిర్మాణం, శ్మశానవాటిక అభివృద్ధి వంటి ప్రజలకు నేరుగా ఉపయోగపడే అంశాలపై త్వరితగతిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేసిన కాంచి మహేందర్కు స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఈ పర్యటనలో బీజేపీ సీనియర్ నాయకులు, ఫతేనగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు,

# గిరిజన ఆదివాసీ బిడ్డ శిరీషకు న్యాయం చేయాలి...

**- బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ...**
**- కోటి రూపాయల నష్టపరిహారం,కుటుంబ సభ్యుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి....**
**- బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి....**





**కొత్తగూడెం :**
మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలోని ప్రేమ్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో స్టాఫ్ నర్స్గా పనిచేస్తున్న గిరిజన ఆదివాసీ బిడ్డ శిరీషను అత్యాచారం చేసి, అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటనను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఉన్నత పదవుల్లో ఉన్న నాయకులు శిరీష కుటుంబానికి న్యాయం జరిగేలా ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. గిరిజన శాఖ మంత్రి సీతక్క శిరీష కుటుంబాన్ని ఏ విధంగా ఆదుకుంటారో స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కూడా ఈ ఘటనపై స్పందించి, బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. శిరీష కుటుంబానికి వెంటనే రూ.1 కోటి నష్టపరిహారం అందించాలని, ఆమె తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ఆదివాసీ బిడ్డ శిరీష కుటుంబానికి న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జాటోత్ వెంకన్న నాయక్, 4వ డివిజన్ కార్పొరేటర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు భాగ్యలక్ష్మి, ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు స్వాతి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులు జిల్లా స్వప్న, అపర్ణ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు పద్మ, మహిళా మోర్చా కార్యదర్శి ఆశ, సంధ్య, కొల్లి అనిత, మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు రావుల పద్మ, భోగలక్ష్మి, బీమల్ సునీత, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొనగంటి రాజు, యువ మోర్చా భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కోల హరీష్, ఎస్టీ మోర్చా జిల్లా కార్యదర్శి బట్టు శివ, యువ మోర్చా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ధరావత్ నరేష్, చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శులు బుర్ర సతీష్, రతన్లాల్ పాసి, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లు, బ్యాగుల ను అందజేసిన ఉప సర్పంచ్ వేముల నరేష్

**అన్నపురెడ్డిపల్లి**
అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండలంలోని శాంతినగర్, గుంపెన (రజబ్ ఆలీ నగర్), రాజపురం, కస్తూరిభా బాలికల గురుకుల పాఠశాల, వెంకటాపురం గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు బూట్లు, స్కూల్ బ్యాగులను అందజేశారు. శాంతినగర్ పాఠశాలలో పెదసిరెడ్డిగూడెం ఉప సర్పంచ్ వేముల నరేష్ మండల విద్యాశాఖధికారి ఉండేటి ఆనంద కుమార్, శాంతి నగర్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఆచన వెంకటకృష్ణ విద్యార్థులకు బూట్లు అందజేశారు. ప్రాథమిక పాఠశాల రజబ్ ఆలీ నగర్ నందు స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా చంద్రుగొండ



ఫీల్డ్ ఆఫీసర్ రాజీవ్, మండల విద్యాశాఖాధికారి, ప్రధానోపాధ్యాయులు భూక్యా బాబూలాల్, రాజపురంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, కస్తూరిభా పాఠశాలలో ప్రత్యేక అధికారి శారద, వెంకటాపురం ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాలలో బూట్లు, బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం చాలా కృషి చేస్తుందని తెలియజేసారు. మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ మాట్లాడుతూ మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలకు ప్రభుత్వం బూట్లను అందించడం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పించే అన్ని సౌకర్యాలు అనుభవిస్తూ విద్యార్జనలో బాగా రానించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు. వారంలోపు అన్ని పాఠశాలల విద్యార్థులకు ఇవి అందజేయడం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి తెలియజేసారు.

## సైబర్ జాగ్రూకత దివస్పై అవగాహన కార్యక్రమం....

**అన్నపురెడ్డిపల్లి :**
అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్లు, లింకులు, ఫేక్ వెబ్సైట్లు, పెట్టుబడి పేరుతో జరిగే మోసాలు, ఓటిపి /యుపిఐ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పాస్వర్డ్లు ఇతరులకు తెలియజేయకూడదని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకూడదని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ హెల్ప్లైన్కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని, తమ కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారిని కూడా అప్రమత్తం చేయాలని పోలీసులు కోరారు.



మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## వైయస్సార్ సమాధి వద్ద నివాళులు.. కాంగ్రెస్ నేతలు



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 02**

దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయ వైస్సార్ సమాధి వద్ద తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు,శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా నేతలు,నియోజకవర్గ సమన్వయకర్తలు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగాడీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి, ప్రజాబండవుడిగా ప్రజల మనసులు గెలిచిన గొప్ప నాయకుడిగా,దేశం లోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా ప్రజల ప్రజలు శ్రేయస్య ధ్యేయంగా పనిచేసిన మహనీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, తెలిపారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ జలయజ్ఞం పేరుతో రైతుల అభివృద్ధికి పాటుపడి రైతుల ఆపద్బాంధవుడిగా,రాజీవ్ ఆరోగ్యశ్రీ తో పేద ప్రజల సంజీవనిగా,కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పార్టీని గెలిపించిన మహానేత మన వైయస్సార్ ని అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్తలు,మహిళనాయకురాలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎదు నందన గొర్రెల సహకారం సంఘం అధ్యక్షులుగా గోవిందస్వామి




**కార్వేటినగరం సెప్టెంబర్ 2 కార్వేటినగరం**

మండల పరిధిలోని టీకేయంపేట రెవెన్యూ గ్రామం సి డి కండిగ పరిధిలో బుధవారం ఎదు నందన గొర్రెల సహకార సంఘం ఎన్నికల అధికారి డాక్టర్ సాయి సౌందర్య ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా ఏడు మంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. నూతన సహకార సంఘం అధ్యక్షులుగా అన్నా గోవిందస్వామి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా సెక్రటరీగా ఎస్ సుగుణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా పి మునెమ్మ, ఎస్ వనజ, పి చెంచమ్మ, ఏ నీలమ్మ, ఎన్ పార్వతి, లను డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం పసుపు వైద్యాధికారి డాక్టర్ హేమ కుమార్ పశు వైద్య సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. నూతనంగా ఎన్నుకున్న అధ్యక్షులు గోవిందస్వామి మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు డైరెక్టర్లకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల అధికారి డాక్టర్ సాయి సౌందర్య నూతన డైరెక్టర్ లందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహా జననేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి



**తవణంపల్లి సెప్టెంబర్ 2**

వైయస్సార్ ఆశయ సాధనకు కృషి చేద్దాం మహానేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా తవణంపల్లి మండల కేంద్రం తవణంపల్లి, మత్యం క్రాస్ వద్ద వైయస్సార్ విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించి, గజమాలతో ఘనంగా సత్కరించి నివాళులు అర్పించారు. వైసీపీ మండల కన్వీనర్ సి.పి. హరి రెడ్డి మాట్లాడుతూ మహానేత వైయస్సార్ ఆశయాలను కొనసాగించేందుకు మనమందరం ఐక్యంగా కృషి చేయాలి. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైయస్సార్ నడిచిన మార్గంలో ముందుకు సాగా అన్నారు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు. మహానేత వైయస్సార్ గారి సేవలు చిరస్మరణీయం జోహార్ వైయస్సార్! జోహార్ జోహార్ వైయస్సార్ అనే నినాదానాలతో నివాళులర్పించారు.

## భక్తిశ్రద్ధలతో నాగదేవతల విగ్రహ ప్రతిష్ట

**సదుం సెప్టెంబర్ 2**

మండల పరిధిలోని నడిగడ్డ పంచాయతీ మతుకువారిపల్లె వద్ద ఉన్న శ్రీ శ్రీ శ్రీ విరూపాక్షమ్మ ఆలయంలో బుధవారం నాగదేవతల విగ్రహ ప్రతిష్ట భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం నాగదేవతల విగ్రహాలను వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు అనంతరం ప్రతిష్టాపన చేశారు ఇందులో భాగంగా ఆలయం వద్ద వివిధ రకాలైన హోమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగించారు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ నిర్వాహకులు డిఎస్ ఈశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు, అశోక్ రెడ్డి కుటుంబ సభ్యులు, బలరామిరెడ్డి కుటుంబ సభ్యులు, సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు, రమేష్ రెడ్డి,తదితరులు ఉభయదారులుగా వ్యవహరించారు.

# విద్యా సాంకేతిక మౌలిక సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బీ.సీ.నాగరాజ్.**

**కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా బి, టెక్ ప్రథమ సంవత్సరం తరగతుల ప్రారంభోత్సవం.**




**కుప్పం,సెప్టెంబర్ 02**

:కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో బి. టెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థుల తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ డా. బి.సి, నాగరాజ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా డా. బి.సి, నాగరాజ్ మాట్లాడుతూ, కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో విశ్వవిద్యాలయ స్థాయి విద్యకు అనుగుణంగా అత్యాధునిక సదుపాయాలు, నాణ్యమైన విద్యా వాతావరణం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కళాశాలలో ఉన్న విద్యా సాంకేతిక, మౌలిక వసతులను విద్యార్థులు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకుని తమ జీవిత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. “తమ బి.టెక్ విద్యాభ్యాసానికి కుప్పం ఇంజనీరింగ్ కాలేజీని ఎంచుకోవడం విద్యార్థుల భవిష్యత్తుకు మంచి పునాది’ అని ఆయన పేర్కొన్నారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నిరంతర అభ్యాసం, నైపుణ్యాభివృద్ధి వంటి లక్షణాలను అలవర్చుకున్న విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా. ఎన్. సునీల్ రాజ్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి జీవితంలో ఒక గొప్ప లక్ష్యాన్ని కలిగి ఉంటాడని, అయితే ఆ లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతర పట్టుదలతో ముందుకు సాగేవారే చివరకు విజయాన్ని అందుకుంటారని అన్నారు, లక్ష్య సాధనలో ఎదురయ్యే అవరోధాలకు భయపడి వెనక్కి తగ్గడం విజయానికి ప్రధాన అడ్డంకిగా మారుతుందని తెలిపారు. అవరోధాలను సమస్యలుగా కాకుండా అవకాశాలుగా భావించి, వాటిని అధిగమించేందుకు సరైన మార్గాలను అన్వేషించాలని విద్యార్థులకు సూచించారు. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా విద్యార్థులు కుంగిపోకుండా, వెనకడుగు వేయకుండా, ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అవరోధాలపై ఆధిపత్యం సాధించే సంకల్పం ఉన్న ప్రతి విద్యార్థికి విజయం తప్పక సొంతమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాతృభూమి మోటివేషన్, హైదరాబాద్ డైరెక్టర్ మరియు మోటివేషనల్ స్పీకర్ నాగప్రసాద్ పాల్గొని విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసం, కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించారు, ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యార్హతలకే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, టీమ్ వర్క్ వంటి విభిన్న నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు, కార్పొరేట్ ప్రపంచంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించాలంటే నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరు చుకోవడం అత్యవసరమని ఆయన నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. సుధాకర బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్, భాస్కరన్, ఆర్ అండ్ డి విభాగాధిపతి డా.జి.ఎన్.. కోదండరామయ్య, గ్రంథాలయ విభాగాధిపతి డా.సి.జి, శరవణ, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి జె. మాధవన్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, పిఆర్వో ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తి రోడ్డు పనులతో ప్రయాణికులకు నరకయాతన

**బుచ్చినాయుడు కండ్రిగ--తడ రహదారిపై ప్రమాదాలకు పొంచి ఉన్న ముప్పు**



**బుచ్చినాయుడు కండ్రిగ, సెప్టెంబర్ 2 :**

బుచ్చినాయుడు కండ్రిగ--తడ ప్రధాన రహదారిపై చేపట్టిన రోడ్డు పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై ఎక్కడికక్కడ గుంతలు, మట్టి కుప్పలు, అసమానంగా ఉన్న రోడ్డు కారణంగా వాహనదారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, పాఠశాల వాహనాలు ప్రయాణించే సమయంలో ప్రమాద భయం వెంటాడుతోంది. పనులు ప్రారంభించి రోజులు గడుస్తున్నా వాటిని పూర్తి చేయడంలో అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రహదారి నిర్మాణ పనుల పేరుతో ప్రజలకు సౌకర్యం కల్పించాల్సింది పోయి మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో రహదారి పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. సరైన హెచ్చరిక బోర్డులు, భద్రతా ఏర్పాట్లు లేకపోవడంతో గుంతలు, నిర్మాణ ప్రాంతాలు వాహనదారులకు సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల ప్రాణాలతో చెలగాటమా?**

రోడ్డు పనులు నత్తనడకన సాగుతుండటంపై ప్రజలు మండిపడుతున్నారు. నిధులు మంజూరైన తర్వాత పనులను సకాలంలో పూర్తి చేయాల్సిన అధికారులు పర్యవేక్షణలో విఫలమవుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేసి, ప్రయాణికుల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సదుం లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి



**సదుం సెప్టెంబర్ 2**

మండల పరిధిలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 17 వ వర్ధంతి బుధవారం నిర్వహించారు.జెడ్పీటీసీ సోమ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సదుం పట్టణంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా చెరుకువారిపల్లి లోని వైయస్ విగ్రహానికి సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సీఎం తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత వైఎస్సార్ ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారని, ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాయని కొనియాడారు. పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, పక్కా గృహాల వంటి విప్లవాత్మక పథకాలతో సీఎంగా సువర్ణ పాలన అందించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ధనంజయ రెడ్డి, బోయకొండ ఆలయ కమిటీ మాజీ సభ్యుడు భాస్కర్ రెడ్డి, సదుం పంచాయతీ వైయస్ సర్పంచ్ బాబురెడ్డి,జిల్లా వైసీపీ ఐటీ వింగ్ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, తిమ్మానయన పల్లి సర్పంచ్ మురళి రెడ్డి,సోమల మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు శివారెడ్డి, నారాయణరెడ్డి, బోరగమంద ఎంపీటీసీ మల్లికార్జున, చిన్న రమణ, జ్యోతి రెడ్డి, భాష, మారెళ్ళ రమేష్, ఈశ్వర్ రెడ్డి, షబ్బీర్,తదితరులు పాల్గొన్నారు.

## తవణంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనుతనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి డాక్టర్ నాగ శశిభూషణ రెడ్డి



**తవణంపల్లి న్యూస్.సెప్టెంబర్ 2**

తవణంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. నాగశశిభూషణ రెడ్డి ప్రాథమిక ఆరోగ్యకేంద్రములోని రికార్డులను పరిశీలించి.ఆన్ లైన్.రిజిస్ట్రేషన్, ఏ.యన్.సి రిజిస్ట్రేషన్, ఆభా నమోదు, కే.సి.డి.ప్రక్రియ, ఇమ్యూనైజేషన్ టీకాల పరిశీలన, సంజీవని ప్రోగ్రామును పరిశీలించారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసరాలను శుభ్రంగ ఉంచుకోవాలని తెలియజేశారు ఈకార్యక్రమశీ లో డాక్టర్ టి. ప్రియాంక , డాక్టర్ . ఎస్.మోహన వేలు , సి.హెచ్.ఓ జ్ఞాన శేఖర్ , ఏం.పి.హెచ్.ఈ.ఓ సుబ్రమణ్యం ,పి . హెచ్.ఎన్ జీవ కళ ఆరోగ్య పర్య వెక్షకులు గోపి ,డి. రాజశేఖర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**సదుం సెప్టెంబర్ 2**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సదుం పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.జన్మదినాన్ని పురస్కరించుకుని గో డ్లవారిపల్లి చెందిన శ్రీకాంత్ రాయల్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున సదం బస్టాండులో బాణాసంచ కాల్చారు అనంతరం కేకులు కట్ చేశారు ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పుంగనూరు జనసేన నాయకులు చిన్న రాయల్, కార్యకర్తలు మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో నాగదేవతల విగ్రహ ప్రతిష్ట

**సదుం సెప్టెంబర్ 2**

మండల పరిధిలోని నడిగడ్డ పంచాయతీ మతుకువారిపల్లె వద్ద ఉన్న శ్రీ శ్రీ శ్రీ విరూపాక్షమ్మ ఆలయంలో బుధవారం నాగదేవతల విగ్రహ ప్రతిష్ట భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం నాగదేవతల విగ్రహాలను వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు అనంతరం ప్రతిష్టాపన చేశారు ఇందులో భాగంగా ఆలయం వద్ద వివిధ రకాలైన హోమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## బైరెడ్డిపల్లి లో ఘనంగా దివంగత మహానేత స్వర్గీయ వై.ఎస్ .రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు

**బైరెడ్డిపల్లి సెప్టెంబర్2**



బైరెడ్డిపల్లి ఎం.పిడిఓ. కార్యాలయం వై.ఎస్ ఆర్. విగ్రహం వద్ద భుధవారం ఘనంగా ఆయన 17 వ వర్ధంతి మొగశాల కుటింబీకులు ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వైకాపా కార్యదర్శులు మొగశాల కృష్ణమూర్తి, రేదేప్పలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను చేపట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలచిన మహానుభావుడు వై ఎస్ ఆర్. అని,ఆయన చేసిన సేవలను కొనియాడాతు వై.ఎస్.ఆర్ కు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మొగసాల అరి నివాసం వద్ద ప్రజలకోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, మొగసాల,కృష్ణమూర్తి ,బైరెడ్డిపల్లిమండలం, మండలాధ్యక్షుడు మొగసాల రెడ్డప్ప ,మాజీ ఎంపీపీ, భర్త లక్ష్మీనారాయణ,మండల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ,అధ్యక్షుడు, జడ్.పి.టి.సి కేశవులు, జిల్లా వై.ఎస్.ఆర్ యువజన విభాగం కార్యదర్శి శైలేష్ రెడ్డి నాయకులు,మండలంలోని ఎం.పి.టి.లు, మాజీ సర్పంచులు,వైసీపీ అనుబంధ విభాగ నాయకులు కార్యకర్తలు వై.ఎస్.ఆర్.అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జననాయకుడు జన్మదినానికి జేజేలు

**ముఖ్య అతిథులుగా దండి నరేంద్ర, దండి రాఘవయ్య**

**రేణిగుంట**




రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని జనసేన పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని పవన్ కళ్యాణ్ కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పట్టణంలో బస్టాండ్ వద్ద కేక్ కటింగ్ మరియు పవన్ కళ్యాణ్ చిత్రపట్టానికి పాలాభిషేకం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తీశ్వర ఆలయం ట్రస్ట్ బోర్డు మెంబర్ దండి రాఘవయ్య, జనసేన పార్టీ యువ నాయకుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త దండి నరేంద్ర పాల్గొనరు .రేణిగుంట జనసేన పార్టీ ఆఫీస్ వద్ద పెద్ద ఎల్ఈడి స్క్రీన్ తో పార్టీ లైవ్ మీటింగ్ కార్యక్రమాన్ని వీక్షించారు. మధ్యాహ్నం జి పాల్యం పంచాయతీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండలంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జరిగిన సేవా కార్యక్రమాల్లో రేణిగుంట మండల అధ్యక్షులు చిన్నతోటి నాగరాజు పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి, మండల ఐటి కో ఆర్డినేటర్ దీన దయాల్ ,మండల ఉపాధ్యక్షులు దేవళం జగదీశ్ ,అడ్వొకేట్ మాజీ వార్డు మెంబర్ మహబూబ్ భాషా ,సీనియర్ నాయకులు త్యాగరాజు మండల నాయకులు తండ్లం లోకేష్ ,ఆకుల తిలక్ ,సతీష్ ,పార్థ సారథి ,అనురాధ ,మునిశంకర్ ,మునికృష్ణ,మురగ ,రమేష్ రెడ్డి, కుమార్ ,కరీముల్లా ,రాజ్ కుమార్ ,సలీం ,సుజాత ,లక్ష్మణ్ కుమార్ ,మున్నయ్య ,శివ శంకర్ ,రమేష్ ,వెంకీ మరియు జనసైనికులు వీర మహిళలు మరియు మెగా అభిమానులు పాల్గొనరు.

## దివంగత నేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళులు విశాలాంధ్ర



**కార్వేటి నగరం.**

దివంగత ముఖ్యమంత్రి, మహానేత, స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి గజ మాల వేసి నివాళు లర్పించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… “దివంగత నేత వైఎస్సార్ ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారని, ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాయని కొనియాడారు. పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, పక్కా గృహాల వంటి విప్లవాత్మక పథకాలతో సీఎంగా సువర్ణ పాలన అందించారని గుర్తుచేశారు. ఆయన చూపిన బాటలోనే మరో రెండు అడుగులు ముందుకేసి జగనన్న కూడా ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల జీవితాల్లో వెలుగు నిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, మాజీ జెడ్పిటిసి దేవకి లోకనాథ్ రెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ ప్రభాకర్ రెడ్డి, ధనంజయవర్మ, దన శేఖర్ వర్మ, హమీద్, లోకనాథ్ రెడ్డి, ఆకుల గోపి, కుప్పారెడ్డి, ఇవి చందు రాజు, పురంధర్, మదన్ మోహన్ రెడ్డి,మునికృష్ణ, శివ ప్రకాష్ మొదలి దేసయ్య, యు శ్రీనివాసులు,, పురుషోత్తం రాజు, నందగోపాల్, జేమ్స్, వరాలు రెడ్డి, మురళీకృష్ణ రెడ్డి మోహన్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ వర్ధంతి వేడుకలు ఘనం



- **పేదల గుండెల్లో కొలువైన మహానేత వైఎస్సార్**
- **ఆయన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర**
- **జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్‌తో పేదలకు భరోసా**
- **మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**నాయుడుపేట సెప్టెంబర్ 2**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి వేడుకలను బుధవారం నాయుడుపేటలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ వైఎస్సార్ పేదల గుండెల్లో దేవుడిగా కొలువైన మహానేత అని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని అన్నారు. రైతుల కోసం చేపట్టిన జలయజ్ఞం, పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, విద్యార్థుల ఉన్నత విద్యకు ఊతమిచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు భరోసా కల్పించిన ఉచిత విద్యుత్ పథకాలు వైఎస్సార్ పాలనలో కీలకంగా నిలిచాయని తెలిపారు.వైఎస్సార్ ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పేదలకు విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చారని చెప్పారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులకు ప్రోత్సాహం, పేద కుటుంబాలకు ఆరోగ్య రక్షణ వంటి చర్యలతో ఆయన ప్రజాబంధువుగా నిలిచారని పేర్కొన్నారు. వైఎస్సార్ పాలనను ప్రజలు నేటికీ స్వర్ణయుగంగా గుర్తుచేసుకుంటున్నారని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ఆయన తనయుడు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర పరిపాలనలో అనేక మార్పులు తీసుకొచ్చారని సంజీవయ్య తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రతిపక్షంగా ప్రశ్నిస్తుంటే ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై విమర్శలు చేస్తూ కాలయాపన చేస్తోందని ఆరోపించారు.చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రావెల్, ఇసుక, మట్టి, లిక్కర్ అక్రమ దందాలు పెరిగాయని విమర్శించారు.ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రశ్నించే గొంతులను అణచివేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. భారత రాజ్యాంగానికి బదులుగా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మద్దాలి సోమశేఖర్‌రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి, నాయుడుపేట ఏఎంసీ మాజీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్‌యాదవ్, ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కటకం దీపిక, నాయుడుపేట ఎంపీపీ కొరుగొండ ధనలక్ష్మి, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ, మాజీ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు చదలవాడ కుమార్, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ షబ్బీర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఏనుగుల ఆహారం కోసం విస్తృత చర్యలు




**రామకుప్పం సెప్టెంబరు 2**

కౌండిన్య అభయారణ్యం లోని ఏనుగుల ఆహారం కోసం అటవీ అధికారులు బుధవారం విస్తృత చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా తాటి చెట్లు గింజలు అటువిప్రాంతంలో విస్తృతంగా నాటే కార్యక్రమాన్ని చేపట్టారు అదేవిధంగా వాటికి ఇష్టమైన మరియు ఫలహారం అందించే వృక్షాలను నాటే చర్యలను చేపట్టారు ఆహారం కోసం అడవిని వదిలి బయట ప్రాంతాలు సంచరించకుండా చేపట్టే విధంగా చేస్తున్నట్టు తెలిపారు రానున్న రోజుల్లో ఏనుగులు పూర్తిగా అడవిలోనే ఉంటూ ఆహారం నీరు సమృద్ధిగా లభించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ హరికుమార్ ఎఫ్ ఆర్ ఓ లు నిరంజన్ హరిబాబు గోవిందరాజులు ఏబీవోలు సుబ్రహ్మణ్యం రెస్కో డైరెక్టర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా నిలుస్తున్న పి4 పథకం

**రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్**



**రామకుప్పం సెప్టెంబరు 2**

తరతరాలుగా ఎదుగు బడుగు లేని కుటుంబాలను గుర్తించి ఆర్థికంగా ఎదిగేందుకు పి ఫోర్ పథకం తోడ్పడుతున్నట్లు రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్ పేర్కొన్నారు. బుధవారం పల్లి కుప్పం గ్రామానికి చెందిన హేమాద్రి టెంట్ హౌస్ నిర్వహించేందుకు 70 వేల రూపాయలను పి4 పథకం ద్వారా అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో కూరుకపోయిన పలు కుటుంబాలను గుర్తించి వారికి ఆర్థిక సాయం చేయడంతో హితోదికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పడుతుందని చెప్పవచ్చు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద కుటుంబాలను గుర్తించి వారికి అనువైన రీతిలో సాయపడాలని చెప్పినట్లు తెలిపారు ఇందులో భాగంగా గ్రామాల్లో ఇంటింటా తిరిగి బంగారు కుటుంబాలుగా మార్చేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ గంట్లప్ప గౌడు ఎమ్మెస్ కృష్ణా నాయక్ క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి కామరాజు నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షులు గజేంద్ర నేతలు చంద్రశేఖర్ రెడ్డి పరుశురాం రమణ గోవిందరాజులు విశ్వనాథ్ రవి, బాలాజీ సోమారెడ్డి నారాయణస్వామి నవీన్ లక్ష్మీనారాయణ మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు గౌడ్ మునిరాజు నాయక్ మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బుధరాజు విజయ ఆకస్మిక మృతి

**తొట్టంబేడు సెప్టెంబర్ 02 :**



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం కారా కొల్లు గ్రామానికి చెందిన శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు, తెలుగుదేశం నాయకులుబుధరాజు హరిబాబు నాయుడు సతీమణి బుధరాజు విజయ, బుధవారం మధ్యాహ్నం 1 గంటలకు మృతి చెందారు. కారాకొల్లు గ్రామంలోగురువారం ఉదయం 10 గంటలకు దహన క్రియలు జరుగును,

## నాయుడుపేటలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**అట్లా కృష్ణారావు ఆధ్వర్యంలో బ్రహ్మాండమైన బైక్ ర్యాలీ, అన్నదానం**

**జనసేన శ్రేణులు, అభిమానుల ఉత్సాహం**



**నాయుడుపేట**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నాయుడుపేట పట్టణంలో అట్లా కృష్ణారావు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.జన్మదినాన్ని పురస్కరించుకుని అట్లా కృష్ణారావు నాయకత్వంలో గాంధీ మందిరం నుంచి అంబేద్కర్ విగ్రహం సర్కిల్ మీదుగా జనసేన పార్టీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ చేపటారు. జనసేన జెండాలతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.అనంతరం జనసేన పార్టీ కార్యాలయం వద్ద అట్లా కృష్ణారావు సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వేడుకల అనంతరం స్థానిక ప్రజలకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించి అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ.. అట్లా కృష్ణారావు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తలే...పార్టీకి వెన్నుముక

## నెమళ్లూరు బుజ్జి, యూనిట్ ఇంచార్జి

**శ్రీకాళహస్తి సెప్టెంబర్ :**

కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలమని యూనిట్ ఇంచార్జ్ నెమళ్లూరు బుజ్జి



తెలిపారు.బుధవారం నాడు ఎన్టీఆర్ నగర్ నందు యూనిట్ నెంబర్ 13 సమావేశంజరిగింది.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అలాగే శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి దిశా నిర్దేశంతో ప్రతి నెల మొదటి బుధవారం జరిగే యూనిట్ స్థాయి సమావేశం ఎన్టీఆర్ నగర్ నందు యూనిట్ ఇంచార్జ్ బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలకు విడదీయరాని అనుబంధం ఉందని కార్యకర్త పార్టీకి వెన్నుముక అని తెలిపారు. సమావేశానికి విచ్చేసిన నాయకులు కార్యకర్తలు ముక్తకంఠంతో మాట్లాడుతూ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసే విధంగా అందరం కష్టపడతామని, పార్టీ ఏ కార్యక్రమం ప్రవేశపెట్టిన తూచా తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వం లో ప్రజలు ఆనందంగా సంతృప్తిగా ఉన్నారని కార్యకర్తలు తెలిపారు, యూనిట్ స్థాయిలో కార్యకర్తలు గుర్తించిన సమస్యలను కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది వాటిని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లే పరిష్కరించే విధంగా తీర్మానించారు.ఈ యూనిట్ సమావేశానికి బూత్ ఇన్చార్జీలు ఆకుల సునీత, మెదూరు శివకుమార్, చెంబేటి బాలయ్య, తోకల భరత్ కుమార్, నాయకులు పూల శేఖర్, కోటాచారి, హబీబ్, రియాజ్, జిలాని, శంకరయ్య, రమేష్ బాబు, శివ, వాసు, ఇంతియాజ్, చెంచయ్య, తేజ, హరి, గోపి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలి:

**జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**




**తిరుపతి(,మీతీర్పు):**
జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుకు సంబంధించిన సమస్యలపై జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావుతో కలసి తిరుమల వర్కింగ్ జర్నలిస్ట్ కో--ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటి, శ్రీవారి ఎలక్ట్రానిక్ మీడియా, తిరుపతి వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కు చెందిన ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జర్నలిస్ట్ ల ఇంటి పట్టాల మంజూరుకు సంబంధించి పెండింగ్ దరఖాస్తుల స్థితి, లబ్ధిదారుల అర్హతలు, అనువైన స్థలాల లభ్యత, కేటాయింపు విధానాలు మరియు పథకం అమలులో ఎదురవుతున్న వివిధ అంశాలపై కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. జర్నలిస్టుల ప్రతినిధులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తూ, అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన ఇళ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ఈ అంశాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రికార్డులను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, వివిధ శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేసి, నిజమైన అర్హులైన జర్నలిస్టుల దరఖాస్తులను ఎలాంటి ఆలస్యం లేకుండా పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, తిరుపతి అర్బన్, రూరల్ తహశీల్దార్ జనార్ధన్, సురేష్ బాబు, డిఐపిఆర్ఓ పి.గురుస్వామిశెట్టి, కలెక్టరేట్ అధికారులు, జర్నలిస్ట్ అసోసియేషన్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో అనకాపల్లికి నవశకం

అనుసంధానిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని నదులన్నింటినీ అనుసంధానం చేసి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తూ రూ. 3,200 కోట్ల వ్యయంతో 12 కీలక ప్రాజెక్టులను పూర్తి చేసి, 2028 నాటికి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సాగునీటి రంగంపైన, గత పాలకుల తీరుపైన సీఎం చంద్రబాబు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 2019 నాటికే పోలవరం పనులను 72 శాతం పూర్తి చేశామని, అయితే గత పాలకుల విఫల విధానాల వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతిని ప్రాజెక్టు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులకు రూ. 500 కోట్లు కూడా ఖర్చు చేయని గత నాయకులు, తమ నివాసం కోసం రుషికొండలో ప్యాలెస్ నిర్మించుకోవడానికి రూ. 500 కోట్లు వెచ్చించారని ఆరోపించారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా దాదాపు 4 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీటితో పాటు పరిశ్రమల కోసం 23 టీఎంసీల నీటిని కేటాయించనున్నట్లు వెల్లడించారు. అదానీ డేటా సెంటర్, ఆర్సెలార్ మిత్తల్, గ్రీన్ హైడ్రోజన్, సెమీకండక్టర్, ఫార్మా వంటి దిగ్గజ పరిశ్రమల రాకతో ఈ ప్రాంతం పారిశ్రామికంగా రూపురేఖలు మార్చుకోబోతోందని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ పక్కన ఉన్న రంగారెడ్డి జిల్లా ఏ విధంగా శరవేగంగా అభివృద్ధి చెందిందో, భవిష్యత్తులో అనకాపల్లి కూడా మరో రంగారెడ్డిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఐదేళ్లలో రూ. 35,000 కోట్లతో 36 ప్రాజెక్టులను

# సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయంలో అవినీతి కంపు




**సూళ్లూరుపేట (మీతీర్పు):**
సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయంలో అవినీతి రాజ్యం ఏలుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయంలో ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించి పబ్లిక్ గా వసూలు చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహించకుండా జీతాలు తీసుకుంటున్నారు. సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయంలో ఎన్ని వాహనాలు ఉన్నాయి. ప్రతి రోజు వాహనాలకు ఎంత ఇంధనం పట్టిస్తున్నారు అన్నది మున్సిపల్ కార్యాలయ అధికారులు వారికే ఎరుక. మున్సిపాలిటీని అడ్డం పెట్టుకుని కొందరు విలాసవంతమైన జీవితం అనుభవిస్తున్నారు అన్నది నగ్న సత్యం.ప్రజల సొత్తును పలువురుకు దానం చేస్తున్నాడు మున్సిపాలిటీ కీలక అధికారి.001 తో అక్రమ బిల్లులు పెట్టి అందినకాడికి దోచుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు.002 అయితే చేయని పనులకు సైతం బిల్లులు పెట్టి మున్సిపాలిటీని దోచేస్తున్నారు. మున్సిపాలిటీ కీలక అధికారి మాత్రం మీరు అవినీతి పై వార్తలు రాస్తే రాసుకోండి నాకేం భయం అనడం కోస మెరుపు. నేనే రాజు నేనే మంత్రి ఈ కార్యాలయంలో అనే విధంగా వ్యవహరిస్తూ అవినీతి పనులు చేస్తూ ముందుకు సాగుతూన్నాడు మున్సిపాలిటీ కీలక అధికారి. నన్ను ఎవ్వరు అడిగేది ఇక్కడ అంతా రాజ్యం నాదే అన్న రీతిలో అవినీతి వ్యవహారాలు చేస్తున్నాడు మున్సిపాలిటీ కీలక అధికారి. మున్సిపాలిటీ కీలక అధికారి కారుకు సైతం డీజిల్ మున్సిపల్ సొత్తే కారు డ్రైవర్ కు జీతం సైతం మున్సిపాలిటీ నుంచే అన్నది మున్సిపాలిటీ రికార్డులను పరిశీలిస్తే సరిపోతుంది.సూళ్లూరుపేట మునిసిపాలిటీ కీలక అధికారి తీరు వల్ల మున్సిపాలిటీ లో అవినీతి రాజ్యం ఏలుతుందని సూళ్లూరుపేట పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ లో మున్సిపాలిటీ స్థలాలు కబ్జా కి గురి అవుతున్న సూళ్లూరుపేట మున్సిపాలిటీ కీలక అధికారి పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. ఇకనైనా అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, అవినీతి నిరోధక శాఖ అధికారులు సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయం పై దాడులు నిర్వహించి, అవినీతి నిరోధక శాఖ అధికారులు సూళ్లూరుపేట మున్సిపాలిటీ లో జరుగుతున్న అవినీతికి అడ్డుకట్ట వేయాలని సూళ్లూరుపేట పట్టణ ప్రజలు కోరుతున్నారు..... మరి అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేస్తారో లేకా కిమ్మకుంటారో కాలమే సమాధానం చెప్పాలి మరి.... వేచి చూడడం ప్రజల వంతు సూళ్లూరుపేట మున్సిపాలిటీని అడ్డం పెట్టుకుని అక్రమంగా సంపాదించడం అధికారులు వంతు..... అవినీతికి అడ్డుకట్ట అవినీతి నిరోధక శాఖ అధికారులు వేస్తారో లేదో.....

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 255 అర్జీలు

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు**

**వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**






**తిరుపతి(మీతీర్పు):**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను జిల్లా కలెక్టర్ సావధానంగా వింటూ అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీల ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్ తదితర సౌకర్యాలను కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో వచ్చిన ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని అధికారులను ఆదేశించారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా, అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలన్నారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల వినతులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి సిబ్బంది రసీదులను అందించారు.
శాఖల వారీగా అర్జీల వివరాలు:
రెవెన్యూ -- 144, పంచాయతీరాజ్ -- 36, హోం -- 10, ఎస్ఎస్ఎల్ఆర్ -- 10, పాఠశాల విద్య -- 7, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -- 6, ఫ్యామిలీ వెల్ఫేర్ -- 5, రూరల్ డెవలప్‌మెంట్ -- 4, సెర్ప్ -- 3, ఏపీఎస్పీడీసీఎల్ -- 3, దేవాదాయ శాఖ -- 3, కాలుష్య నియంత్రణ మండలి -- 2, గనులు మరియు భూగర్భశాస్త్రం -- 2, ఎన్‌హెచ్ -- 2, బీసీ కార్పొరేషన్ -- 2, ఎస్ఎస్ఏ -- 2, ఇంటర్మీడియట్ విద్య -- 2, ఐసీడీఎస్ -- 1, టుడా -- 1, హౌసింగ్ -- 1, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ -- 1, ఎస్సీ కార్పొరేషన్ -- 1, సెకండరీ హెల్త్ -- 1, ఇరిగేషన్ -- 1, అగ్రికల్చర్ -- 1, పీఆర్ ఇంజినీరింగ్ -- 1, హ్యాండ్‌లూమ్స్ -- 1, తెలుగు గంగ ప్రాజెక్టు -- 1, ఆర్ అండ్ బి -- 1 వెరసి మొత్తం 255 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు.

# 108లో కాన్పు

**తల్లి బిడ్డ క్షేమం**

**సకాలంలో స్పందించిన 108 సిబ్బంది**

**శభాష్ 108 అంటూ 108 సిబ్బందికి ప్రశంసలు వెల్లువ**

**సూళ్లూరుపేట(మీతీర్పు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 108లో తల్లి బిడ్డకి పూరిడి పోసి, తల్లి బిడ్డను రక్షించారు 108 సిబ్బంది . దొరవారిసత్రం మండలంలో తీర ప్రాంతం కారికాడు గ్రామం నుంచి అర్ధ రాత్రి 02/09/2026 టైమ్ 10.09 108 అంబులెన్సుకి ఫొన్ చేశారు చేసారు కరికాడు గ్రామానికి చెందిన ప్రజలు హుటాహుటిన స్పందించిన 108 సిబ్బంది, కరికాడు గ్రామానికి వెళ్ళి పురిటి నొప్పులు తో బాధపడుతున్న దివ్య అనే మహిళను వెంటనే 108 లో తీసుకుని సూళ్లూరుపేట పట్టణంలో వున్న ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న సమయంలో మార్గం మధ్యలో కారికాడు దగ్గర దివ్య కు అధిక నొప్పులు ఎక్కువ రావడం తో కాల్ సెంటర్ లోని డాక్టర్ సలహాల తో 108లొనే 108 లో కాన్పు చేసి చక చక్యంగా కాన్పు చేసి తల్లి బిడ్డ ను సురక్షతంగా కాపాడారు 108 సిబ్బంది.సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ క్షేమంగా అడ్మిషన్ చేశారు.108 సిబ్బంది చూపిన చొరవకు శభాష్ అంటూ ప్రసంసిస్తున్నారు. కష్టాల్లో మెం ఉన్నాము అంటూ 108 సిబ్బంది ప్రజలకు తోడుగా వున్నారు... శభాష్ మురళి ,అంకయ్య.




Owned By : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121, TIRUPATIDistrict,, A.P, Editor At : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict,, A.P,
Published: PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict, A.P, Mobil No: 8309210219, Printed By :PHANITHA RAMGRAPHICS & PRINTERS, KAVALI-524201, Nellore District, A.P, Mobile: 9441960993